# యువగళానికి..అడుగడుగునా.. నీరాజనాలే..!

(మొదటి పేజీ తరువాయి ) : యువగళం నేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద పెట్టున టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇదే సర్కిల్ దగ్గర పట్టణంలోని యువ ముస్లింలు యువగళం నేతను కలుసుకున్నారు. వారి సమస్యలను యువనేతకు విన్నవించారు. ఆ తరువాత మండలంలోని వెంకటగిరి గ్రామానికి పాదయాత్రను సాగించారు. ఈ యాత్రలో భాగంగా వెంకటగిరిలో వెలసిన శ్రీగిడ్డాంజినేయ స్వామి సన్నిధిలో యువగళం నేత భక్తి శ్రద్దలతో పూజలు గావించారు. ఆ తరువాత చిల్లబండ,ఎర్రదొడ్డి,అనుగొండ గ్రామాల వరకు పాదయాత్రను సాగించారు. మండలంలోని ఆయా గ్రామాలలో సాగిన యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. మొదటి సారిగా ఈ ప్రాంతానికి వచ్చిన యువగళం నేతను చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చారు. లోకేష్‌ని కలిసిన వారంతా తమ గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి,ఆలూరు టీడీపీ ఇన్‌చార్జు కోట్ల సూజాతమ్మ,టీడీపీ నేతలు బిసి జనార్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు. లోకేష్‌ను కలిసిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు : కోడుమూరు మండలంలో రెండవ రోజున సాగుతున్న పాదయాత్రలో యువగళం నేతను రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.ఎస్ రాజు బృందం కలిసింది. ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో దళితులపై వైకాపా ప్రభుత్వం దమనకాండను తుదముటించాలని లోకేస్‌కు విన్నవించారు. దళితులను హత్యలు, దౌర్జన్యాలు, రౌడీయిజం,బెదిరింపులు చేస్తున్నా వీటిపై రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా ఉన్న దళిత శాసన సభ్యులు వీటిపై నోరు మెదపడం లేదని వారు లోకేష్‌తో విన్నవించారు. ఈ మేరకు స్పందించిన యువనేత షాడో ముఖ్యమంత్రి పాలనను సాగనంపేందుకు దళిత ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసిన డిఎల్‌డిఓ



మహానంది, మే 3, ప్రభాతవార్తః మహానంది మండలంలోని బుక్కాపురం గ్రామ సచివాలయాన్ని గ్రామవార్డుల సచివాలయాల జిల్లా అధికారి జనార్ధన్‌రావు అకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యసాధన కేంద్రం సచివాలయాలు అన్నారు. ఉద్యోగుల పనితీరు మెరుగుపరుచుకోండని సిబ్బందికి సూచించారు. తనిఖీల్లో భాగంగా హాజరుశాతం, స్పందన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సర్వే, అయుస్మాన్ భారత్, బాల్యవివాహాల నిర్మూలన అధార్‌క్యాంపులు వంటివి పురోగభివృద్ధిలో సచివాలయాల సిబ్బంది అధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. రికార్డులను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలన్నారు. మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో మౌలిక వసతులు, పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ శివనాగజ్యోతి, పాఠశాల హెచ్‌ఎం అంబమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## మాదిగలకు అండగా ఉంటే ఆ పార్టీకి అండగా ఉంటాం

కర్నూలు న్యూసిటి, మే 3, ప్రభాతవార్తః మాదిగలకు ప్రాధాన్యత ఇస్తే వైసీపీ, తెదేపాకు సపోర్టుగా మాదిగల నిలుస్తారని రాయలసీమ మాదిగ దండోర వ్యవస్థాపక అధ్యక్షులు అనంతరత్న మాదిగ అన్నారు. తెలుగుదేశం పార్టీ యువగళం పాదయాత్ర నందు తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు వారు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్రంలో ఎస్సీలకు బాబాసాహెబ్ అంబేద్కర్ పుణ్యమా అంటూ 29 ఎమ్మెల్యే ఎస్సీ రిజర్వు నియోజకవర్గాలున్నాయని 54 లక్షల మంది మాదిగలు 45 లక్షల మంది మాలలు కలిగిన తెలుగుదేశం పార్టీ 2019 ఎన్నికల్లో ఎమ్మెల్యే సీట్లు ఇచ్చింది. తక్కువ జనాభా ఉన్న మాలలకు 21 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చారని గుర్తుచేశారు. జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించాలని ఆయన కోరారు. ఏపార్టీ మాదిగలకుదోహదపడుతాదో ఆ పార్టీకి మాదిగలు మద్దతు పలుకుతారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ఆంధ్రవారికే ఇస్తున్నారు. మీ ప్రభుత్వం వస్తే రాయలసీమ ప్రాంతానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌మాదిగలకు ఇవ్వాలని కోరారు. కార్య క్రమంలోకాశపోగు గిడ్డన్న, శివ, ఆర్ విజయ వెంకటరత్నం, గోకులపాడు స్వాములు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విజయా డెయిరీ అభివృద్దే మా ధ్యేయం

-రూ.4 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటు



నంద్యాల, మే 3, ప్రభాతవార్తః కర్నూలు మిల్క్‌యూనియన్ నంద్యాల పాల ఉత్పత్తుల కర్మాగారం (విజయ డేయిరీ) అభివృద్దే మా ధ్యేయంగా పనిచేస్తున్నట్లు విజయడైయిరీ చైర మన్ ఎస్‌వి జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. డెయిరీలో నూతనంగా 600 కిలోవాట్ల సోలార్ ప్లాంట్‌ను బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా పాలక వర్గ సభ్యులు విజయసింహారెడ్డి, పిపి మధుసూధన్‌రెడ్డి, సుబ్బరాయుడులు ఉన్నారు. వారు మాట్లాడుతూ ఈప్లాంట్ పెట్టడానికి సుమారుగా రూ.4 కోట్లు ఖర్చు అయిందని దీని ద్వారా డెయిరీకి నెలకు రూ.8 లక్షల విద్యుత్‌చార్జీలు అదా అవుతాయని తెలిపారు. విజయ డెయిరీలో పనిచేసే కార్మిక సంక్షేమానికి ప్రభుత్వం ఇస్తున్న సహకారానికి విజయ డెయిరీ కట్టుబడి ఉందన్నారు. సమావేశంలో ప్రదీప్ కుమార్, ఎండి ఎవికెఎన్ రాజేష్, డిప్యూటి డైరెక్టరు విశ్వనాథ్, డిజిఎం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సమస్యలను ఇక్కడే పరిష్కరించాలి



గోనెగండ్ల మే 3 ప్రభాతవార్త : గ్రామల్లో నెలకొన్న సమస్యలను స్థానికంగా ఉన్న అధికారులు పరిష్కరించాలని స్పందన అంటు జిల్లా కార్యాలయంకు వచ్చే విధంగా చూడారాదని అగ్రికల్చర్ జేడీ వరలక్ష్మి అన్నారు.బుధవారం గోనెగండ్లలోని 1వ సచివాలయం,2వ సచివాలయంను ఆమె పరిశీలించారు.రికార్డులను పరిశీలించారు. సచివాలయంలో ఎంత మంది సిబ్బంది ఉన్నారు.ఏఏ పనులు చేస్తున్నారు.రోజుకు ఎన్ని సమస్యలు వస్తున్నాయి,అని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సుస్తిర అభివృద్ధి లక్ష్యాలపై ఆయా గ్రామాల్లోని సచివాలయ సిబ్బంది దృష్టి సారి ంచాలని కోరారు.ఏఏ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అడిగి తెలుసుకున్నారు.గ్రామల్లోని సమస్యలను అధికారులు గ్రామాల్లోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలి అక్కడ సమస్యలు పరిష్కరం కాక పోతే జిల్లా కేంద్రంకు రావాలని అనవసరంగా గ్రామ సచివాలయంలోనే పరిష్కారం అయ్యే సమస్యలు జిల్లా కేంద్రంకు రాకుండా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి రాజాకిశోర్,సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## వామపక్షాల నాయకుల ముందస్తు అరెస్ట్ ఎందుకు?




బేతంచెర్ల,మే3,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఆంధ్రుల హక్కు విశాఖ ఉక్కు అనే నినాదంతో 33 మంది విద్యార్థులు ప్రాణత్యాగం చేసి సాధించిన విశాఖ ఉక్కును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుంటే రాష్ట్రంలోని వైసీపీ ప్రభుత్వం వ్యతిరేకమంటూనే ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నిరసనలు తెలిపేందుకు రోడ్లపైకి వస్తున్నా వామపక్షాల నాయకులను ముందస్తు అరెస్ట్ ఎందుకు చేస్తున్నారని సీపీఐ మండల కార్యదర్శి యన్నా భార్గవ్ ప్రశ్నించారు.రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం పట్టణంలోని పాతబస్టాండ్ నందు ఏఐటీయుసీ మండల అధ్యక్షులు ఏలియా అధ్యక్షతన రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యన్నా భార్గవ్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలియజేసే హక్కును హరిస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు.జిల్లా వ్యాప్తంగా కమ్యూనిస్ట్ పార్టీల నాయకులను,ప్రజా సంఘాల నాయకులను ముందస్తు గృహనిర్బంధం చేయడం,అరెస్ట్‌లు చేయడం హేయమైన చర్య అన్నారు.భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల కాలంలో దేశంలోని అనేక ప్రభుత్వ రంగ సంస్థలను వేగవంతంగా ప్రైవేటీకరణ చేయడం జరుగుతుందన్నారు. రైతులు,దేశంలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ఇచ్చిన భూములను సైతం కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టే విధంగా ప్రభుత్వాలు వ్యవహరించడం జరుగుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వం ఇంత చేస్తున్న రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం 151 మంది ఎమ్మెల్యేలు,22 మంది ఎంపీలతోపాటు రాజ్యసభ సభ్యులు ఉన్నా ఒక్కమాట కూడా విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ పై మాట్లాడకపోవడం సిగ్గుచేటన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఉపసంహరించుకోకపోతే పెద్దఎత్తున మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం కావాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు రాముడు,జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐటీయుసీ నాయకులు తిరుమలేష్,ఏలియా, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## సమావేశంలో వచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి

వెలుగోడు,మే 3,ప్రభాతవార్త: మండల సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధుల నుండి సమస్యలను పరిష్కారించేందుకు కృషిచేస్తామని ఎం.పి.పి. లాలం రమేష్ అన్నారు. బుధ వారం మండల పరిషత్ కార్యాలయంలో ఎం.పి.పి.అధ్యక్షతన మండల సర్వసభ్య సమా వేశం జరిగింది. ఎం.పి.పి. మాట్లాడుతు గత సమావేశంలో తీర్మానించిన పనులు సమస్యలు ఎంత వరకు పరిష్కారమయ్యాయో వివరించారు. ప్రజా ప్రతినిధులకు తమ ప్రాంతాలలో ఉన్న సమస్యల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ గ్రామాలలో నెలకొన్న సమస్యలను అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎం.పి.డి.ఓ. అమానుల్లా, జడ్పీ కో-ఆప్షన్ మెంబర్ సయ్యద్ సులేమాన్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎం.పి.టి.సిలు, గ్రామ కార్యదర్శిలు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధిపనులను వేగవంతం చేయాలి

-ప్రత్యేక అధికారి విజయలక్ష్మి

పగిడ్యాల, మే 3, ప్రభాతవార్త జాతీయ ఉపాధిహామీకిందచేపట్టే పనులను వేగవంతం చేయాలనీ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి అన్నారు. మండల అభివృద్ధిదిఅధికారి బివీ.రమణ అద్వర్యంలో మండలంలో చేపట్టిన ఉపాధిహామీపథకం కింద చేపట్టిన పనులపై ప్రత్యేక అధికారి విజయలక్ష్మి బుధవారం సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ ఉపాధిపనులను వేగవంతం చేయాలనీ సిబ్బందికి అదేశించారు. ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు వందశాతం పనులు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కూలీలకు వేతనం 272లు ప్రభుత్వం నిర్ణయించినందున అందుకు తగ్గట్టుగా వారికి మార్కింగ్ ఇచ్చి పనిచేయించాలన్నారు. కూలీల సంఖ్యను పెంచాలనీ సిబ్బందికి ఆదేశించారు. సిబ్బది విదులపట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనీ ప్రత్యేక అధికారి విజయలక్ష్మి హెచ్చరించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎవపిఓ మద్దిలేటి, ఈసి అశోక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## జ్వాలవీరభద్రస్వామివారికి విశేష పూజలు

శ్రీశైలంప్రాజెక్టు,మే03,ప్రభాతవార్త : లోకకల్యాణం కోసం దేవస్థానం బుధవారం సాయంత్రం ఆలయ ప్రాంగణం లోని వీరభద్రస్వామివారికి(జ్వాలవీరభద్రస్వామివారికి)విశేష పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలోని మల్లికార్జుస్వామివారికి ఆలయానికి ఉత్తరభాగంలో మల్లికాగుండానికి ప్రక్కనే ఉన్న వీరభద్రస్వామి జ్వాలామకుటంతో పదిచేతులతో విశిష్టరూపంలో దర్శనమిస్తాడు.శిల్పాశాస్త్ర పరిబాషలో ఈ స్వామికి ఆఘోర వీరభ్ద్రమూర్తి అని పేరు కూడా ఉంది.కాగా ప్రతి బుధవారం ప్రదోషకాలంలో విశేష అబిషేకం కార్యక్రమం దేవ స్థానం నిర్వహిస్తోంది.కాగా ఈ పూజలలో ముందుగా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు మహగణపతిపూజను నిర్వహించబడింది.తరువాత వీరభద్రస్వామికి పంచామృతాలతోనూ,ఫలు రకాల ఫలోదాకాలతోనూ మరియు మల్లికా గుండంలోని శుద్దజలంతోనూ విశేష అభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ అభిషేకాల తరువాత విశేషంగా స్వామివారికి పుష్పార్చనను జరిపించబడింది.

## బాధితుడికి బలిజ సంఘం సభ్యులు ఆర్థిక సహాయం

అవుకు,మే3,ప్రభాతవార్త: అవుకు పట్టణానికి చెందిన గొడుగు ఈశ్వరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న బలిజ సంఘం సభ్యులు బుధవారం ఆయనకు ఆర్థిక సహాయం చేశారు.అవుకు బలిజ సంఘం పెద్దలు బాధితుడి స్వగృహానికి వెళ్లి ఆయన బాగోగులు తెలుసుకున్నారు.గత కొంతకాలంగా షుగర్ మరియు కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండేవాడని విషయం తెలుసుకున్న బలిజ సంఘం పెద్దలు బాధితుడికి ధైర్యం చెప్పి బలిజ సంఘం అండగా ఉంటుందని తెలియజేశారు.అనంతరం బలిజ సంఘం తరుపున ఆయనకు ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో అవుకు బలిజ సంఘం ప్రెసిడెంట్ కునుకుంట్ల రమణ,సెక్రటరీ దంతెల రమణ,జాయింట్ సెక్రటరీ వేటూరి రమణ,ట్రెజరర్లు జక్కా మధు,యల్లనూరు సుబ్బయ్య,సలహాదారులు శనగల వెంకటేశ్వర్లు,జాయింట్ సెక్రటరీ దొర్నిపాడు వరప్రసాద్,కాపు సంక్షేమ సేవా నంద్యాల పార్లమెంట్ అధ్యక్షులు గుర్రాల రామాంజనేయులు,కాపు సంక్షేమ సేవా సైనికదళం కన్వీనర్ గాజుల కృష్ణకుమార్,కోనేటి శ్రీనివాసులు,ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ కునుకుంట్ల చిన్నకంబగిరి,జయరాముడు,ఉపేంద్ర,నట్వా సురేష్,హరిప్రతాప్,భాస్కర్,రామకృష్ణ,విజయ్‌భాస్కర్,మహేష్,రమేష్‌బాబు,నాగార్జున,వెంకటేశ్వర్లు,మురళీ,రవి,శ్రీనివాసులు,గుడిపాటి అరవింద్,రమణ,తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

దేవనకొండ,మే 3,ప్రభాతవార్త : నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏఐవైఎఫ్ మాజీ నాయకులు నర్సారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐవైఎఫ్ 64వ వ్యవస్థాపక దినోత్సవాన్ని ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు మనోజ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఏఐవైఎఫ్ మాజీ నాయకులు నర్సారావు హాజరై జెండావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని లేనిపక్షంలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అపద్దాల హామీలిస్తూ కాలయాపన చేస్తున్నారు తప్ప సరైన సమయంలో నోటిఫికేషన్ విడుదల చేయకుండ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిరుద్యోగ యువతను మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వెంకటేశ్వర్లు,ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు మధు,భాస్కర్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష,కార్యదర్శులు పరమేష్,రమేష్,మండల నాయకులు రామాంజనేయులు,బ్రహ్మ,మహేష్,రవి, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛతవైపు అడుగులు వేద్దాం

హాలహర్వి,మే 3,ప్రభాతవార్త : గ్రామాల్లోని ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా స్వచ్ఛత వైపు అడుగులు వేద్దామని పంచాయతీ కార్యదర్శి నిరంజన్ కుమార్ అన్నారు. బుధవారం విరుపాపురం గ్రామంలో స్థానిక సచివాలయంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలోని వ్యర్థాలను రోడ్లపైకి వేయడం వల్ల పారిశుద్ధ్యం పేరుకు పోతుందన్నారు. తాగునీటి కొళాయి వద్ద స్నానాలు చేయడం,బట్టలు ఉతకడం,ఇళ్లలోని నీరు రోడ్లపై వదలడం చెత్తాచెదారం మురికి డ్రైనేజీ కాలువల్లో వేయడం వల్ల పారిశుద్ధ్యం లోపించి అనేక వ్యాధులు వ్యాప్తి చెందుతాయన్నారు. పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సచివాలయ ఉద్యోగులకు ఆదేశించారు.ప్రతిఒక్కరు వ్యక్తిగత పరుశుభ్రత,పరిసరాల పరిశుభ్రత గురించి తెలుసుకుని ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. పరిసరాలలు పరిశుభ్రంగా ఉంటే ఈగలు,దోమలు వ్యాప్తి చెందవన్నారు. జాగ్రత్తలు పాటించకపోతే మలేరియా,టైఫాయిడ్,అతిసారా తదితర విష జ్వరాలు ప్రబలే అవకాశం ఉందన్నారు. సచివాలయ ఉద్యోగులు,వాలంటరీలు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.సచివాలయ ఉద్యోగులు శివమద్దిలేటి,వెంకటలక్ష్మి, శివజ్యోతి, వాలంటరీలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిశ్రమ కోసం ఉద్యమిస్తాం

ప్యాపిలి, మే3(ప్రభాతవార్త): విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రవేటికరణను అడ్డుకుంటామని సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమం ప్రవేటికరణను నిలిపివేయాలని కోరుతూ బుధవారం ప్యాపిలి పాతబస్టాండులో రాస్తారోకోను నిర్వహించారు. ప్యాపిలికి వచ్చిన రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజారెడ్డి కాన్వాయ్‌ను అడ్డుకుని నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రవేటికరణ చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా మద్దతుతో ఉద్యమిస్తామని హెచ్చరించారు.

32వేల మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్న విశాఖ ఉక్కు పరి శ్రమను ఆదానికి అప్పగించడానికి కుట్రలు చేస్తున్నారని ద్వజమెత్తారు. విశాఖ ఉక్కు ప్రవేటికరణపై ఉద్యమాలు చేస్తున్న సిపిఐ నాయకులను గృహ దిగ్బంధనం చేయడం దారుణమని ఖండించారు. విశాఖలో నిర్వహించే అందోళన కార్యక్రమాలకు వెళ్లకుండ సిపిఐ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ఏమిటని నిలదీశారు. పోలీసుల చేత అక్రమ కేసులను బనాయించి ఉద్యమాలను ఆపలేరని హెచ్చరించారు. ప్రజల మద్దతు ఉన్నంత వరకు ఎర్రజెండా ఉద్యమాలను అడ్డుకోవడం సాధ్యం కాదని గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంఘం జిల్లా కార్యదర్శి రాధాక్రిష్ణ, మండల సిపిఐ కార్యదర్శి వెంకటేష్, రాము, కొత్తకోట శ్రీనివాసులు, చిన్న తిమ్మగురుడు, సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## రూ.40లక్షల సొంత నిధులతో నూతన రథం ఏర్పాటు

- చల్లా విఘ్నేశ్వరరెడ్డి

అవుకు,మే3,ప్రభాతవార్త: అవుకు పట్టణంలోని చల్లా పార్టీ కార్యాలయం నందు బుధవారం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి తిరుణాల మొదటి రోజు సందర్భంగా చల్లా విఘ్నేశ్వరరెడ్డి రూ.40లక్షల సొంత నిధులతో నూతన రథాన్ని నిర్మించడానికి సంబంధిత రథ నిర్మాణం చేయువారిని పిలిపించి వారితో మాట్లాడి రథం నిర్మాణానికి అడ్వాన్స్ ఇవ్వడం జరిగింది.గతంలో అవుకు గ్రామ రైతు సంఘం,గ్రామ పెద్దలు,ప్రజల సమక్షంలో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవస్వామి వారి నూతన రథాన్ని తన సొంత నిధులతో కుటుంబ సభ్యుల సహకారంతో తయారుచేయిస్తామని మాట ఇచ్చారు.ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రథాన్ని తయారుచేయు వారిని పిలిపించి రథానికి కావాల్సిన వనరులు సమకూర్చుకోవడానికి అడ్వాన్స్ రూపంలో ఇవ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.ఈ మంచి కార్యం వచ్చే సంవత్సరం తిరుణాలలోపు దిగ్విజయంగా పూర్తికావాలని శ్రీ భూలక్ష్మిచెన్నకేశవస్వామి వారిని ప్రార్థించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

## మే 31న జరుగు మాలల సింహగర్జనను జయప్రదం చేయండి

- మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది



ఆలూరు,మే 3,ప్రభాతవార్త : ఈ నెల మే 31న ఆలూరు పట్టణంలో జరుగు మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని ఇబ్రహీం ఫంక్షన్ హాలు నందు మాలమహానాడు తాలుక కమిటీ సమావేశం మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు గుడిసె మహానంది అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కర్నూలు విద్యుత్ శాఖ ఎస్‌సి,ఎస్‌టి,బిసి,మైనార్టీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బెళగల్ హుసేని హాజరై మాట్లాడుతూ మాలలంతా రాష్ట్రంలో ఐక్యమత్యంతో కొనసాగాలన్నారు. నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు పట్టణంలో ఈ నెల 31న జరుగు మాలల సింహగర్జనకు నియోజకవర్గంలోని మాలమహానాడు నాయకులు,కార్యకర్తలు పార్టీలకు అతీతంగా పెద్దసంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం కరపత్రాలను వారు విడుదల చేశారు. అలాగే ఆలూరు ఎంపిపి జెట్టెప్ప గారి రంగమ్మ తనయుడు వీరేష్ మాట్లాడుతూ ఆలూరు తాలుకలో దాదాపు 25వేల మంది జనాభా కలిగిన మాల కులస్తులు ఉన్నారన్నారు. అయితే తాలుకలో వివిధ రాజకీయ పార్టీలు సరైన గుర్తింపు ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. రాబోయే రోజుల్లో మాలల సత్తా ఏమిటో చూపిస్తామని హెచ్చరించారు. అలాగే మాలల అభివృద్ధి కోసం తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు సీనియర్ నాయకులు హెచ్ వీరన్న,కురుకుంద గోపాల్,హత్తిబెళగల్ ఈరన్న,మొలగవల్లి నాగరాజు,పెద్దహ్యాట వీరభద్ర,చిన్నహోతూరు భరత్,దేవనకొండ పాండు, పత్తికొండ రాము,పెద్దహ్యాట అరవింద్,హొళగుంద సిద్దట్టి,మాలమహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇన్నోవా క్రిస్టా టాప్ టయోటా కిర్లోస్కర్ మోటర్

కర్నూలు న్యూసిటి, మే 3, ప్రభాతవార్తః నేడు తమ నూతన ఇన్నోవా క్రిస్టా రెండు గ్రేడ్స్ (జడ్‌ఎక్స్ మరియు వీ ఎక్స్) ధరలను వెల్లడించింది. ఈవాహనం మెరుగైన ఫ్రంట్ ఫెసిమా కలిగి ఉంటుంది. దీనిని కఠినమైన మరియు ధృడమైన ప్రదర్శన కోసం నిర్థిష్టమైన ప్రాధాన్యతలను దృష్టిలో ఉంచుకొని రూపొందించబడింది. ఈ ఎక్స్‌షోరూం ధరలు దేశవ్యాప్తంగా అన్ని గ్రేడ్‌లకు వర్తిస్తాయి. ప్రిమియం కల్చర్‌కు అదనపు ధరలు వర్తిస్థాయి. ఎకో మరియు పవర్ డ్రైవ్ మోడ్స్‌లో 2.4 లీటర్ డీజిల్ ఇంజన్‌ను 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్‌మిషన్‌తో కలిగి ఉంది.భద్రతా ఫీచర్లలో ఏడు ఎస్‌ఆర్‌ఎస్ ఎయిర్‌బ్యాగ్‌లు, ముందు, వెనుక పార్కింగ్ సెన్సార్‌లు, వెహికల్ స్టెబిలిటి కంట్రోల్, హిల్‌స్టార్ట్ కం ట్రోల్,యాంటిలాక్ బ్రేకింగ్ సిస్టమ్ (ఏబీఎస్),ఎలక్ట్రానిక్ బ్రేక్ ఫోర్స్ డిస్ట్రిబ్యూషన్ (ఈబిడి) బ్రేక్ అసిస్టెంట్ (బీఎ),3 పాయింట్ సీట్ బెల్ట్ మెరుగైన భద్రత కోసం హెడ్ రెస్ట్ డిజిటల్ డిస్‌ప్లేతో వెనుక ప్రయాణికులకు సౌకర్యం అందిస్తు రియర్ ఆటో ఏసి, 8 వే పవర్ ఎడ్జస్ట్ డ్రైవర్‌సీట్, లెదర్ సీట్ రంగుల అవకాశాలు ప్రకాశవంతమైన వెలుతురు, మహోన్నతమైన మల్టీమీడియా అనుభవాలను అందిస్తాయి. ఈసందర్భంగా టయోటా కిర్లోస్కర్ మోటర్ సెల్స్ స్ట్రాటజిక్ మార్కెంటింగ్ వైస్ ప్రసిడెంట్ అతుల్‌సూద్ మాట్లాడుతూ నూతన ఇన్నోవా క్రిస్టల్ డీజిల్ టాప్ టూ గ్రేడ్ ధరలను వెల్లడించేందుకు మేం సంతోషిస్తున్నామన్నారు. ఈవాహనాన్ని వినియోగదారులు అన్ని నూతన వెరియంట్లలోను అదరిస్తున్నారు.ఈనూతన ఇన్నోవా క్రిస్టాను రూ.50 వేలు చెల్లించి బుక్‌చేసుకోవచ్చుని తెలిపారు.

## అసుపత్రిలో చికిత్సపొందుతున్న వృద్ధురాలకు పెన్షన్ అందజేసిన వాలంటీరు



పగిడ్యాల, మే 3,ప్రభాతవార్త : పగిడ్యాల మండలం కొత్త ముచ్చుమర్రి గ్రామానికి చెందిన వృద్ధురాలు కాటం పుల్లమ్మ కాలు విరిగి పోయింది. దీంతో పుల్లమ్మ కర్నూలులోని అగ్రసేన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. విషయం తెలుగుసుకున్న గ్రామవాలంటీరీ పద్మావతి అగ్రసేన్ ఆసుపత్రికి వెళ్లి కాటం పుల్లమ్మకు రూ. 2750లు వృద్ధాప్యపెన్షన్ అందజేశారు. దీంతో వృద్దురాలు కాటం పుల్లమ్మ పద్మావతి వాలంటీర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేయాలి



నందికొట్కూరు,మే 3,ప్రభాతవార్త: కాంట్రాక్ట్ మరియు ఔట్‌సోర్సింగ్ విధానాలను వెంటనే రద్దు చేసి పర్మినెంట్ చేయాలని ఐ.ఎఫ్.టి.యు.రాష్ట్ర కార్యదర్శి ఆర్.మోహన్ డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలో ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో 137వ మేడే ఉత్సవాల సంధర్భంగా ప్రధాన కూడలీలలో భారీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం వద్ద జెండావిష్కరణ చేశారు. అనంతరం జైకిసాన్ పార్కులో జిల్లా అధ్యక్షులు వై.ఆశీర్వాదం అధ్యక్షతన జరిగిన సమావేశం నాయకులు మాట్లాడుతు ఎనిమిది గంటల పనిదినం కోసం 137 సంవత్సరాల క్రితం అమోరికాలోని చికాగో నగరంలో పోరాడి ప్రాణత్యాగం చేయడం వలన ఎనిమిది గంటల పనిదినం వచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హాక్కులపై ఐక్యంగా ఎదుర్కొని సమస్యలు పరిష్కారించుకుందామని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం.ఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వై.నరసింహ్ములు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్వి కె.అరుణ్‌కుమార్, గోపాల్, ప్రేమరాజు, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు పరిరక్షణకై వామపక్షాలు రాస్తారోకో



ఆత్మకూరు,మే 3,ప్రభాతవార్త: విశాఖ ఉక్కు -ఆంధ్రుల హాక్కు నినాదంతో విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ పిలుపు మేరకు పట్టణంలోని ఆర్.టి.సి. బస్టాండ్ వద్ద సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో రాస్తా రోకో నిర్వహించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి రణధీర్,సిపిఐ తాలుకా కార్యదర్శి కె.శ్రీనువాసులు మాట్లాడుతు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పరిశ్రమను దొడ్డి దారిన ప్రైవేటీకరణ చేయాలని ప్రయత్నిస్తుందని వారు విమర్శించారు. ఇటీవలే కేంద్ర మంత్రి విశాఖ ఉక్కు పరిశ్రమను సంధర్శించిన సంధర్భంగా ఇప్పట్లో ప్రైవేటీకరణ చేయము అని ప్రకటించిన కొన్ని గంటల్లోనే మాట మార్చి ఆంధ్రప్రజల మనోభావాలను దెబ్బతీశారన్నారు. 32 మంది ప్రాణత్యాగాలతో, 60 మంది పార్లమెంట్ సభ్యుల రాజీనామాతో ఆంధ్రులు పోరాడి సాధించుకున్నారని, ప్రైవటీకరణ ఆపేంత వరకు పోరాటం సాగిస్తామన్నారు. ప్రత్యక్షంగా 30 వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పించే విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటీకరణ చేయడమంటే ఉద్యోగాలను తొలగించడమే అన్నారు. విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు మేధావులు, అధికార ప్రతిపక్ష రాజకీయనాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం.రజాక్, మాభాష,సుధాకర్, వీరన్న, ప్రతాప్,చాంద్‌బాష తదితరులు పాల్గొన్నారు.

## 2వ విడత పేద విద్యార్థులకు ఆర్టీఈ యాక్టు ప్రకారం దరఖాస్తుకు ఆహ్వానం

కర్నూలు విద్య, మే 3, ప్రభాతవార్తః జిల్లాలో దారిద్ర్యరేఖకు దిగువ వున్న విద్యార్థులకు 2023-24 సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలల్లో 1 తరగతిలో ఉచిత అడ్మిషన్‌కోసం విద్యాహక్కు చట్టం 2009 మేరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ కమిషనరు ఎస్ సురేష్ కుమార్ మంగళవారం ఉత్తర్వులు ఆర్‌సినం. ఈఎస్‌ఈ02-19/27/2023 జిఎస్‌జిఆర్-1-పార్టు-7 ప్రకారం తిరిగి రెండవ విడత ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు డిఇఓ పేర్కొన్నారు. జిల్లాలో అన్ని ప్రైవేట్‌పాఠశాలల్లో ఖాళీలున్నట్లు గుర్తించారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం ప్రకారం 1 తరగతి అడ్మిషన్లు పొందేందుకు రెండవ విడతగా ఈనెల 6వ తేది నుంచి ధరఖాస్తులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 15 లోపల విద్యార్థులు అన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.విద్యార్థులు వారి తల్లిదండ్రులు ధరఖాస్తు చేసుకున్న వాటి ప్రకారం ఈనెల 20వ తేదిలోపల డేటాను పొందుపరచాలన్నారు. 22వ తేదిన లాటరీ పద్దతిలో ఎంపిక చేస్తారు.

## నూనెపల్లెలో రోడ్డుపై కాలుతున్న పత్తి

-పత్తిపొగతో కిందపడి దెబ్బలు



నంద్యాల క్రైం, మే 3, ప్రభాతవార్తః నంద్యాల పట్టణం నూనెపల్లె ఓవర్‌బ్రిడ్జికింద వేస్తున్న పత్తిని అంటించడంతో పొగకు వాహనదారులు కిందపడి దెబ్బలు తగులుతున్నాయి. కొన్నిసంవత్సరాలుగా పనికిరాని పత్తిని రోడ్లపై కాల్వల్లో వేస్తున్నా ఏవరుపట్టించుకోవడం లేదు.రోడ్డుపై పనికిరాని పత్తి కాల్చడం వల్ల ఎందరో కిందపడి గాయాల పాలవుతున్నట్లు అక్కడి వారి సమాచారం. వివరాల్లోకి వెళ్లితో నూనెపల్లె ఓవర్‌బ్రిడ్జికి ఓ వైపు ఎఎన్‌సి పత్తిమిల్లు ఉంది ఈ పత్తిమిల్లుకు సుదూరప్రాంతాలనుంచి పత్తి వస్తుంది. పత్తిని దూదిగామార్చి బేళ్లుగా మారుస్తారు. ఈప్రాసెస్ పత్తి మిషన్‌లో వేసినప్పుడు పనికిరాని పత్తి వస్తుంది. పనికిరాని పత్తిని ప్రజలకు ఇబ్బందులు లేకుండాచూసుకోవాల్సిన బాధ్యత అక్కడి యాజమాన్యంపై ఉంటుంది. గతంలో పలుమార్లు పత్తిమిల్లు నుంచివచ్చే పనికిరాని కాల్వసమీపంలో వేస్తుండడంతో ప్రచార మాధ్యమాలు ఫోటోలు కొట్టి వార్తల్లో ప్రచురించడంతో యాజమాన్యం అక్కడ పనికిరాని పత్తివేయకుండా చర్యలు చేపట్టింది. మరి కొద్దిరోజులుగా శరమాములే అన్నచందంగా మారిపోయింది. రోడ్డుపై వేసిన పనికిరాని పత్తికాలిపోవడంతో పొగ వాహనదారులకుచుట్టుకోవడంతో చిన్న చిన్న గాయాలతో ఇబ్బందులు పడుతున్నారు. వాహనదారులకు ఇబ్బందులులేకుండా రోడ్డుపై పనికిరాని పత్తివేయకుండా జాగ్రత్తలు పాటించాలని ప్రజలు కోరుతున్నారు.

## వైద్యశిబిరాన్ని వినియోగించుకోండి

మంత్రాలయం,మే 3.ప్రభాతవార్త: ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సుజయీంద్ర ఆరోగ్యశాలలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని శ్రీమఠం మేనేజర్ ఎస్‌కె శ్రీనివాసరావు బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకుఈ నెల 5వ తారీఖు,6వ తారీఖు అనగా శుక్రవారం,శనివారం రెండు రోజులపాటు ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశామన్నారు.ఈ వైద్య శిబిరంలో ముఖ్యంగా పైల్స్,ఫిస్టులా,ఫిసర్ వ్యాధులకు ప్రత్యేక నిపుణులయిన వైద్యుల ఆధ్వర్యంలో వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు.ఈ వైద్యులు మైసూరు పట్టణం నుండిరానున్నట్లు పేర్కొన్నారు.ఈ వైద్య శిబిరం శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామన్నారు.కాబట్టి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు.

## రూ.3.44 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కర్నూలు మున్సిపల్, మే 3, ప్రభాతవార్త:** కర్నూలు నగరంలో 17,47,49,50,51 వార్డుల్లో వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు జరగనున్నాయి. రూ.3.44 కోట్లతో నగర పాలక సంస్థ సాధారణ 15వ ఆర్థిక సంఘం నిధులతో జరుగనున్న శంకుస్థాపనలకు నగర మేయర్ బి వై రామయ్య, ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్, ఎంపీ సంజీవ్ కుమార్, కమిషనరు భార్గవ్ తేజ హాజరుకానున్నారు. ప్రధానంగా సంకల్‌బాగ్ తుంగభద్ర నది ఒడ్డున ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొల్పుతు వాకింగ్, సైకిల్‌ట్రాక్స్, గ్రీనరీ బెంచీలు వంటి నిర్మాణానికి అలాగే మిగతా వార్డుల్లో సిసి రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నారు. కావునా ప్రజలంతా హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత ఉర్దుబోధనలు సద్వినియోగం చేసుకోండి



**నంద్యాల రూరల్, మే 3, ప్రభాతవార్త:** వేసవి సెలవులు దృష్టిలో ఉంచుకొని జమాఅతె ఇస్లామీ హింద్ నంద్యాల శాఖ వారి అధ్వర్యంలో పురుషులకు 5-5-2023 శుక్రవారం నుంచి మహిళలకు 08-05-2023 సోమవారం నుంచి చాంద్ బాడ వీధిలోని క్రాంతిరేఖ గ్రంధాలయంలో ఉచిత ఉర్దూ బోధన తరగతులు నిర్వహిస్తున్నట్లు జమాఅతె ఇస్లామీ నంద్యాల అధ్యక్షులు షెక్ అబ్దుల్ సమద్ తెలిపారు. పురుషులు,మహిళలు, విద్యార్థిని, విద్యార్థులు మతాలకు అతీతంగా ఉర్దుబాష నేర్చుకునే అభిలాష ఉన్నవారు ఈఅవకాశం సద్వినియోగం చేసుకోవాలని సమద్ పేర్కొన్నారు. 30 రోజులు నిర్వహించే ఉర్దు బోధనలో నూతన విధానంలో నెలరోజుల్లో ఉర్దు చదవడం, రాయడం వచ్చే విధంగా సిలబస్ రూపొందించబడిందన్నారు.

## తోపుడు బండ్ల వ్యాపారస్తులకు స్థలం చూపించండి

**పత్తికొండ,మే3,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో కాలువల పై ఉన్న ఫుట్‌పాత్ పై వ్యాపారాలు నిర్వహించుకునే తోపుడు బండ్ల వ్యాపారస్తులు,చిన్న వ్యాపారస్తులకు,పండ్లు,కూరగాయాలు విక్రయించుకునే వ్యాపారస్తులకు ఆయా వస్తువులను విక్రయించుకునేందకు స్థలం చూపించాలని గ్రామ పంచాయతీ అధికారులను ఏఐటీయుసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎన్.కృష్ణయ్య ఒక ప్రకటనలో కోరారు.పట్టణంలో అంబేద్కర్ సర్కిల్ నుండి గుత్తి రోడ్డు టర్నింగ్ వరకు పండ్ల,కూరగాయల,పూల వ్యాపారస్తులు తీవ్రంగా ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.పట్టణంలో కాలువల పనులు నిర్వహిస్తుండడంతో వాటి పైన వ్యాపారాలు చేసుకునే పండ్లు,కూరగాయలు,పూల వ్యాపారస్తులు అమ్ముకునేందుకు స్థలం లేక తీవ్ర ఇబ్బందులకు గురతున్నట్లు ఆయన తెలిపారు.వీరు అమ్ముకునేందుకు ఒక ప్రదేశంలో స్థలం చూపించి ఆ స్థలంలోనే పండ్లు,కూరగాయలు,పూలు అమ్ముకునే విధంగా చూడాలని ఒకే ప్రాంతంలో అన్ని దొరికే విధంగా చూడాలని సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

## భూరీసర్వేకు రైతులు సహకరించాలి



**హాలహర్వి,మే 3,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న భూరీసర్వేకు గ్రామాల్లోని రైతులు సహకరించాలని మండల తహశీల్దార్ మల్లికార్జున స్వామి అన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో భూ రీసర్వేపై సచివాలయ సర్వేయర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల వివరాలు,భూ సమస్యలు తలెత్తకుండ ఉండాలని ప్రభుత్వం రీభూసర్వే నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో త్వరలో సమగ్ర భూసర్వే ప్రారంభం అవుతుందన్నారు. కొత్త టెక్నాలజీతో డ్రోన్ కెమెరాల ద్వారా భూములు సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికీ భూ సమస్యలు రాకుండ భూమి వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూరీసర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో విఆర్ఓలు తిప్పన్న,రాఘవేంద్ర స్వామి,ఆయా గ్రామాల సచివాలయ సర్వేయర్లు తదితరులున్నారు.

## మండల అభివృద్ధిపై సమీక్ష సమావేశం



**దేవనకొండ,మే 3,ప్రభాతవార్త :** మండల అభివృద్ధిపై మండలస్థాయి అధికారులతో బుధవారం మండల పరిషత్ సమావేశ భవనంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలు,అభివృద్ధిలో ప్రగతి సాధించాలని సూచించారు. ప్రతి అధికారికి ఉన్న లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా పనిచేయాలన్నారు. హౌసింగ్ నిర్మాణ పనులు వేగవంతం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గౌరీదేవి,తహశీల్దార్ వెంకటేష్ నాయక్,వ్యవసాయాధికారి సురేష్‌బాబు,ఎంపిడిఓ కార్యాలయ సూపరింటెండెంట్ ఇద్రుష్ భాష,ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్య నారాయణ,హౌసింగ్ ఏఈ అనిరుద్‌బాబు,ఏపిఓ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ లక్ష్మినరసింహస్వామి ఉత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయండి



**పత్తికొండ,మే3,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణ సమీపంలోని ఆదోని రోడ్డులో వెలసిన శ్రీ ఉరుకుంద స్వామి దేవాలయంలో శ్రీశ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవంలో భక్తులందరు పాల్గొనాలని ఆలయ అభివృద్ధి ట్రస్ట్ కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లు,శ్యామ్ ప్రసాద్, శ్రీనివాసులు,ఈరన్నశెట్టి ,ధనుంజయ్ గౌడ్,చిత్రాల సాయినాథ్‌శెట్టిలు కోరారు.శ్రీ లక్ష్మినరసింహస్వామి కళ్యాణోత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.గురువారం ఉదయం 9.30గంటల నుండి 1గంట వరకు మహాసంకల్పం,గణపతి పూజా,లక్ష్మినరసింహస్వామికి ఆకుపూజలు,కుంకుమార్చనలు,మహా మంగళహారతి పూజలు ఉంటాయన్నారు.స్వామివారి పల్లకి సేవ కూడా నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.స్వామివారి కళ్యాణోత్సవంలో భక్తులందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.అనంతరం భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని వారు తెలిపారు.ఈ కళ్యాణోత్సవానికి అందరు ఆహ్వానితులేనని పత్తికొండ పట్టణ సమీపంలోని ఆదోని రోడ్డులో వెలసిన పత్తికొండ ఈరన్న స్వామి దేవస్థానం నందు శ్రీ లక్ష్మి నరసింహస్వామి జయంతి ఉత్సవాలు మరియు కళ్యాణోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని వారు తెలిపారు.

## ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో నష్టపరిహారం చెల్లించకపోతే ఆందోళనలు చేపడతాం

**: మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది**

**పత్తికొండ,మే 3,ప్రభాతవార్త :** ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో భాదితులకు నష్టపరిహారం చెల్లించకపోతే ఆందోళనలు చేపడతామని మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది,దళిత,గిరిజన సంఘాల నాయకులు హెచ్చరించారు. బుధవారం మహానంది మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఎస్‌సి,ఎస్‌టి కేసుల్లో ఎఫ్ఐఆర్,చార్జ్‌షీట్లు ఓపెన్ అయిన భాదితులకు నష్టపరిహారం అందించడంలో అధికారులు ఘోరంగా విఫలం చెందుతున్నారన్నారు. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ఎస్‌సి,ఎస్‌టి ఎఫ్ఐఆర్,చార్జ్‌షీట్‌లు నమోదైన భాదితులకు అధికారులు న్యాయం చేయకుండ వారిని కించపరిచేవిధంగా జిల్లా యంత్రాంగం పనిచేస్తుందని మండిపడ్డారు. తక్షణమే ఎస్‌సి,ఎస్‌టిల కేసుల్లో భాదితులను సమీకరించి వారికి నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో వారికి కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ఘనంగా క్రిష్ణగిరి,పెద్దరాజుపాలెం గ్రామాల్లో శ్రీ పెద్దమ్మ తల్లి జాతర

**బనగానపల్లె, మే3,ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని క్రిష్ణగిరి,పెద్దరాజుపాలెం గ్రామాలల్లో బుధవారం శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని ఘనంగా గ్రామ ప్రజలు నిర్వహించారు.ఈ జాతర మహోత్సవానికి బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి,అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికి అమ్మవారి ఆశీస్సులు ఉండాలని అదే విధంగా అమ్మవారి చల్లని దీవెనలతో బనగానపల్లె నియోజకవర్గంలో సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండి రైతులు,ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో క్రిష్ణగిరి,పెద్దరాజుపాలెం గ్రామాలకు చెందిన వైసీపీ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు

**- విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ అమ్మకాన్ని అడ్డుకుంటాం**

**బనగానపల్లె, మే3,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఏఐటీయుసీ,సీఐటీయు పిలుపులో భాగంగా వామపక్ష కార్మిక సంఘాల నిరసనలో భాగంగా సీపీఐ,ఏఐటీయుసీ,సీఐటీయు,కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బనగానపల్లె పట్టణంలో బుధవారం పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు.ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి ఏ.సుబ్బారెడ్డి,ఏఐటీయుసీ నంద్యాల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ డి.శివబాలకృష్ణ,సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఏ.శివయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు,సీపీఎం మండల కార్యదర్శి సుబ్బయ్యలు మాట్లాడుతూ దేశభక్తి పేరు చెప్పే కేం ద్రంలోని బీజేపీ ప్రభుత్వం దక్షిణ కొరియాకు చెందిన పోస్కో,అదానీలకు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను వంద శాతం అప్పగించాలనే కుట్రకు వ్యతిరేకంగా 800 రోజులకు పైబడి ప్లాంట్ వద్ద రిలే నిరాహార దీక్షలు,ఆందోళనలు కొనసాగుతన్నయన్నారు.అదే విధంగా రాష్ట్రంలో బీజేపీ,వైసీపీ పార్టీలు మినహా అన్ని రాజకీయ పార్టీలు రెండుసార్లు బంద్ నిర్వహించాయన్నారు.అసెంబ్లీ ఏకగ్రీవంగా తీర్మానాలు చేసినా ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టడం దుర్మార్గమన్నారు.స్టీల్ ప్లాంట్ గతం వరకు లాభాల్లో నడిచిందని అదే విధంగా గత సంవత్సరం కూడా రూ.30కోట్ల టర్నోవర్ సాధించిందన్నారు.ఇటీవల కేంద్ర మంత్రి విశాఖ సందర్శించినప్పుడు స్టీల్ ప్లాంట్ అమ్మకం పై ఉదయం ఒక మాట,సాయంకాలం మరోమాట చివరికి కేంద్ర ప్రభుత్వం అమ్మేదే అమ్మేదని ప్రకటించడం రాష్ట్రంలో తెలుగు ప్రజల రాజకీయ పార్టీల మరియు ప్రజా సంఘాల సుదీర్ఘ పోరాటాన్ని కేంద్రం అపహస్యం చేసిందన్నారు.ఈ నిరంకుశ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు.విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మాలంటే దాని విలువ కట్టాలన్నారు.దాని కోసం కేంద్ర ప్రభుత్వం వేసిన కమిటీలను ప్లాంట్‌లోనికి రానివ్వలేదన్నారు.గత 20 సంవత్సరాల నుండి కేంద్ర ప్రభుత్వాలు స్టీల్‌ప్లాంట్ వాటాలు అమ్మాలని ప్రయత్నించినా ఇంతవరకు ఒకశాతం కూడా అమ్మలేకపోయారంటే ఈ పోరాటమే కారణమన్నారు.ముడి సరుకులు కొనడానికి డబ్బులు లేవనే పేరుతో గత 15నెలల నుంచి బ్లాస్ట్ ఫర్నేస్ట్‌తో సహా అనేక ముఖ్య విభాగాలను కేంద్ర ప్రభుత్వం ఆపేసిందన్నారు.30శాతానికి పైగా ఉత్పత్తి తగ్గిందన్నారు.కేంద్ర బీజేపీ ప్రభుత్వం కుట్ర వల్ల విశాఖ స్టీల్ ప్లాంట్ నష్టాల్లో చిక్కుకుందన్నారు.అందుకే వందశాతం ఉత్పత్తి సామర్థ్యంతో విశాఖ ఉక్కు పరిశ్రమను నడపాలని వారు డిమాండ్ చేశారు.32మంది బలిదానాలతో సాధించుకున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పరిరక్షణకు ప్రాణ త్యాగానికి తెగించి పోరాటానికి సిద్దంగా ఉన్నామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల నాయకులు శివనాగయ్య,ఖాదర్,రైతు సంఘం నాయకులు ఇమామ్,ఏఐటీయుసీ అధ్యక్షులు కుళాయిస్వామి,ఆటో యూనియన్ నాయకులు నాగాంజనేయులు,శివ,కార్తీక్,రవి,ఎరుకలి ఉసేని,ఏఐటీయుసీ,సీఐటీయు,సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ 64వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**పత్తికొండ,మే 3,ప్రభాతవార్త :** అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆవిర్బావ దినోత్సవ వేడుకలు బుధవారం స్థానిక చదువుల రామయ్య భవనం నందు ఘనంగా నిర్వహించి జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐవైఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి రామచంద్రయ్య హాజరయ్యారు. ఈ సందర్బంగా రామచంద్రయ్య మాట్లాడుతూ దేశంలో నెలకొన్న సమస్యలపై ఉద్యమించాలన్నారు. ఏఐవైఎఫ్‌కు అత్యంత పురాతనమైన చరిత్ర దాదాపు 64సం॥ల చరిత్ర కలిగి ఉందన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగుల కోసం ఉద్యమించాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తాలుక కార్యదర్శి హనుమేష్,పెద్దయ్య,ఉపాధ్యక్షులు చిరంజీవి,వినోద్,విజయ్,అల్తాఫ్,నజీర్,మహేష్,రశీద్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయొద్దు

**:- ప్రజాసంఘాల ఆద్వర్యంలో నిరసన**




**కర్నూలు కలెక్టరేట్,మే 3,ప్రభాతవార్త :** ఆంధ్ర రాష్ట్రానికి తలమానికంగా ఉన్న విశాఖ ఉక్కును ప్రైవేటు పరం చేయుటకు కేంద్రం ప్రభుత్వం చూస్తుందని బుధవారం స్థానిక కలెక్టరేట్ ముందు ఏఐటియుసి,సిఐటియు పలు ప్రజాసంఘాల ఆద్వర్యంలో బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు గౌస్ దేశాయి,మనోహర్ మాణిక్యం,రామకృష్ణ,మునెప్పలు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కార్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ఆదానీ,అంబానీలకు తొత్తులుగా ఉంటూ ప్రైవేటు పరం చేయుటకు చూస్తుందన్నారు. దీనివలన శ్రమజీవులను రోడ్డుకీడుస్తున్నారని ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి అభ్యంతరాలు తెలుపకుండ కేంద్రానికి సహకరించడం ఎంతో విచారకరమన్నారు.

## జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలి

**హాలహర్వి,మే 3,ప్రభాతవార్త :** మండలంలో జాబ్‌కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి ఉపాధి పనులు కల్పించాలని ఏపిఓ శ్రీనివాసులు,ఫీల్డ్ అసిస్టెంట్లకు ఆదేశించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లకు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు వలసలు వెళ్లకుండ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి పని కల్పించాలని సూచించారు. వేసవిలో ఉపాధికూలీలకు అదనంగా ప్రభుత్వం రూ.30లు వేసవి భత్యం పెంచిందన్నారు. ప్రస్తుతం మండలంలో 10వేల జాబ్‌కార్డులు ఉన్నాయన్నారు. అయితే కేవలం 3వేల మంది మాత్రమే పనులకు వస్తున్నారని ఆయన తెలిపారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఎంపిడిఓ ఆదేశించారు. ఉపాధి పనుల్లో అవినీతి,అక్రమాలు జరిగితే ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో టిఏలు నాయక్,అంపయ్య, ఆయా గ్రామాల ఎఫ్ఏలు పాల్గొన్నారు.

## జగన్‌ను విమర్శించడానికే లోకేష్ పాదయాత్ర

**- కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి**



కోడుమూరు, మే 3, ప్రభాతవార్త ః రాష్ట్రంలో టీడీపీ ఆధ్వర్యంలో యువగళం పేరుతో లోకేస్ చేస్తున్న పాదయాత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని విమర్శంచడానికే సాగిస్తున్నారని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన కోడుమూరులో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ సైకో అంటూ పాదయాత్రలో చేస్తున్న ప్రసంగాల వల్ల ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా ఉన్నాయన్నారు. ఇలాంటి పాదయాత్రలు రోడ్లపై కాకుండా గ్రామాలలో నిర్వహించాలని సలహాఇచ్చారు. అంతే గాక కోడుమూరులో జరిగిన పాదయాత్రలో తనపై చేసిన ఆరోపణలపై తీవ్రంగా ఖండించారు. తమది మచ్చలేని మహనేత కుటుంబం నుంచి వచ్చామని, అదే ఆదర్శంతో రాజకీయం చేస్తాం తప్పా అవినీతి కార్యక్రమాలకు పాల్పడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు. ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బరుసు రఘునాథ్‌రెడ్డి,డీలర్ క్రిష్టారెడ్డి,రవికుమార్‌రెడ్డి,ఈశ్వరరెడ్డి,శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**హాలహర్వి,మే 3,ప్రభాతవార్త :** గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని మహిళా సంరక్షణ కార్యదర్శులు శాంతి,వాణిలు అన్నారు.బుధవారం మండల పరిధిలోని గూళ్యం అంగన్‌వాడి కేంద్రాలలో అన్నప్రసన్న కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతా,శిశు మరణాలను అరికట్టేందుకు ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కింద గర్భిణులకు,బాలింతలకు,చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందిస్తుందన్నారు. గర్భిణులకు నెలకు 3కిలోల బియ్యం,కేజి కందిపప్పు,500మి.లీ నూనె,25కోడిగుడ్లు,5లీటర్ల పాలు తదితర పౌష్టికాహారాలు అందించడం జరుగుతుందన్నారు. అలాగే బాలింతలకు రాగిపిండి,కేజి వేరుశనగ,చిక్కీలు,జొన్నపిండి ,బెల్లం,ఎండు ఖర్జూరాలు,బియ్యం ,అటుకులు అందిస్తుందన్నారు. ప్రతిఒక్కరు వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. అంగన్‌వాడి కార్యకర్తలు పౌష్టికాహారం సక్రమంగా అందచేయాలని ఆదేశించారు. పౌష్టికాహారం పక్కదారి పట్టిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి కార్యకర్తలు,గర్భిణులు పాల్గొన్నారు.

## నూతన సొసైటీ కార్యాలయానికి భూమిపూజ



**హొళగుంద,మే 3,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన హొళగుందలో బళ్లారి రస్తాలో ఉన్న సొసైటీ కార్యాలయానికి బుధవారం మంత్రి సోదరులు దేవరగట్టు ఆలయ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు చేతుల మీదుగా భూమి పూజ చేశారు. ఈ పూజా కార్యక్రమం సొసైటీ చైర్మన్ మేలిగిరి మల్లికార్జున అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ చైర మ్రన్ మేలిగిరి మల్లికార్జున,దేవరగట్టు ఆలయ చైర్మన్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపిసిఓపి రుణం ద్వారా నూతంగా ఈ సొసైటీ కార్యాలయానికి శ్రీకారం చుట్టామన్నారు. త్వరలోనే నూతన సొసైటీ కార్యాలయం ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో ఏపిసిఓపి ద్వార రూ.11లక్షల రుణం తీసుకుని ఈ కార్యాలయ నిర్మాణ పనులు చేపడుతున్నామని తెలిపారు.

## ఉపాధి పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి



**దేవనకొండ,మే 3,ప్రభాతవార్త :** వారాల తరబడి పెండింగ్‌లో ఉన్న ఉపాధి పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం మండల పరిధిలోని కరివేముల గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించి కూలీలతో మాట్లాడారు. సాంకేతిక సమస్యలు, రెండు పూటల హాజరు పెండింగ్ బిల్లుల వల్ల కూలీలు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ఉపాధి హామీ చట్టం పరిరక్షణకై రోజురోజుకు కేంద్ర బడ్జెట్‌లో నిధుల కుదింపును నిరసిస్తూ కూలీలకు గతంలో ఇస్తున్నటువంటి అలవెన్స్‌లు ఎత్తివేసి కూలీల కడుపు కొడుతూ ఉపాధి హామీ పథకంను ఎత్తివేయాలన్న కుట్ర కేంద్రప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఆసరాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని ప్రభుత్వం నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని దీనికి వ్యతిరేకంగా కూలీలు ఐక్యంగా ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అశోక్,వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు రాముడు తదితరులున్నారు.

## యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ఉద్యమాలు ఉదృతం



**ఆదోని రూరల్,మే 3,ప్రభాతవార్త :** నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించకపోతే ఉద్యమాలు ఉదృతం చేస్తామని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు కారుమంచి హెచ్చరించారు. బుధవారం పట్టణంలో ఏఐవైఎఫ్ 64వ వ్యవస్థాపక దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని ఆయా శాఖల నందు ఏఐవైఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ఏఐవైఎఫ్ పట్టణ,మండల అధ్యక్షులు రమేష్‌కుమార్,అంజిత్‌గౌడ్‌ల అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యు కారుమంచి,సిపిఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్‌లు మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై విద్యార్థి,యువజన సంఘాలు పెద్దఎత్తున పోరాటాలు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ బృతితో పాటు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గిరి,లింగప్ప, మల్లికార్జున,తిప్పయ్య,వెంకటేష్,ప్రసాద్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్,భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి - ఎంపిపి లాలం రమేష్




**వెలుగోడు,మే3,ప్రభాతవార్త :** మండల పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఎంపిపి లాలం రమేష్ తెలిపారు.బుధవారం వెలుగోడు పట్టణంలోని ఎంపిడివో కార్యాలయంలో మండల సర్వసభ్యసమావేశం జరిగింది.సమావేశంలో పాల్గొన్న సర్పంచ్‌లు,ఎంపిటిసిలు,సభ్యులు గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సమావేశం దృష్టికి తీసుకవచ్చారు.ఎంపిపి మాట్లాడుతూ పేదప్రజల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్రప్రభుత్వం పలు పథకాలు ప్రవేశపెడుతుందని పారదర్శకంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికార యంత్రాంగందే అన్నారు.కార్యక్రమంలో ఎంపిడివో అమానుల్లా,జెడ్పి కో-ఆప్షన్ మెంబరు సయ్యద్ సులేమాన్,జెట్పిటిసి అమిరున్‌బి తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు చేస్తు మహిళా మృతి



ఫోటో 03 ఎన్‌డిఎల్ 18 ఉపాధిపనికిపోయి మృతిచెందిన లక్ష్మీదేవి

**ఉయ్యాలవాడ, మే 3, ప్రభాతవార్త:** కాకరవాడ గ్రామానికి చెందిన సింగరప్పగారి లక్ష్మీదేవి కొత్తపంట కాల్వలో పనిచేస్తుండగా వాంతికి చేసుకొని స్పృహతప్పి పడిపోగా అక్కడే ఉన్న కూలీలు అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో అంబులెన్స్ వచ్చేలోపే చనిపోవడం జరిగిందని ఎపీఓ రవిప్రకాష్ తెలిపారు. ఈసందర బ్ంగా ఆయనమాట్లాడుతూ ఆమె వయసు 73 సంవత్సరాలు ఉన్నాయని జాబ్‌కార్డు నం.10090 నమోదుగా ఉందన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలా



నంద్యాల క్రైం, మే 3, ప్రభాతవార్త: నంద్యాల అభివృద్ధిని చూసి తెదేపా నాయకులు విమర్శలకు పాల్పడుతున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. నాడు అభివృద్ధి కుంటుపడగా నేడు అభివృద్ధి పరుగులు తీస్తుందని ఆయన అన్నారు. బుధవారం 42 వార్డులో కౌన్సిలర్ పిల్లి శిరీష ఇంచార్జీ కిరణ్ అధ్వర్యంలో గడప గడప మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. నేటికి 98వ రోజుకు చేరుకుంది. సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరిస్తు ముందుకు సాగారు. నంద్యాలనియోజకవర్గంలో కులమతాలకు, పార్టీలకతీతంగా అభివృద్ధి జరుగుతుందని ఆ ప్రాంత వాసులు స్వాగతించాల్సింది పోయి విమర్శలు చేయడం తగదని ఎమ్మెల్యే హితువు పలికారు. అభివృద్ధి జరిగితే జగన్‌మోహన్‌రెడ్డికి స్థానిక నాయకులకు మంచి పేరు వస్తుందన్న నేపంతో ఈర్ష్య అసుయా పెట్టుకుని విమర్శలు వెల్లకక్కడం సరైంది కాదన్నారు. గడప గడప తిరుగుతూ ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదో తెలుసుకొని మరి సమస్యలు అక్కడికక్కడే పరిష్కరించడం మొదలుపెట్టారు. నంద్యాల ప్రజల చిరకాల కోరిక అయిన మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిరా ్మణం చేపట్టడం సంతోషకరమన్నారు. ఇటువంటి బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుడితే అభివృద్ధిని అడ్డుకోవాలని హైకోర్టు, సుప్రీంకోర్టులకు వెళ్లి అభివృద్ధికి మోకాలోడ్డుతున్నారని ప్రజలు హోర్షించదగ్గ విషయం కాదన్నారు. ఏవరు ఎన్ని కుటీల విషరాజకీయాలకు పాల ్పడినప్పటికి వారి ప్రయత్నాలు ఫలించలేదని చిరికి సుప్రీంకోర్టులో చుక్కెదురైందని తెలిపారు. రానున్న విద్యాసంవత ్సంలో 150 మెడికల్ సీట్లను కెటాయించి అడ్మిషన్లను చేపట్టడానికి ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిందని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతలు బురదజల్లె కార్యక్రమాన్ని పనికట్టుకున్నారన్నారు. ఆర్ఎఆర్ఎస్ భూముల్లో కళాశాల, ఆసుపత్రి నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. రూ.475 కోట్లలో అన్ని సౌకర్యాలు కల్పిస్తు మెడికల్ కళాశాల నిర్మాణ పనులు శరవేగంగా చేపడుతున్నామన్నారు. ఇందుకు కృషిచేసిన ముఖ్యమంత్రికి నంద్యాల ప్రజలు ఎల్లప్పుడు రుణపడి ఉంటారన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీదర్, పాంషావలి, షాదిక్‌బాష, వైసీపీ నాయకులు పిల్లి కిరణ్, లక్ష్మీనారాయణ, అనిల్ అమృత్‌రాజ్, అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు, శ్రీనివాసరెడ్డి, నాగరాజు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో రోడ్డు ప్రమాదాలు నివారణ

నంద్యాల క్రైం, మే 3, ప్రభాతవార్త: పోలీస్ విధి నిర్వహణలో సమిష్టి కృషితో రోడ్డు ప్రమాదాల నివారణ నియంత్రించవచ్చని జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ట్రాఫిక్‌నిబంధనలు, స్పెషల్ డ్రైవ్ కేసులపై వివరాలను ఎస్పీ వెల్లడించారు. ఏప్రిల్ నెలలో జిల్లావ్యాప్తంగా పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా వాహనాలు నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారిపై 1116, హెల్మెంట్ ధరించకుండా వాహనాలు చోదకులకు రూ.1850, మైనర్‌లపై కేసులు, రాంగ్‌రూట్‌లో వెళ్లిన వారిపై 27 కేసులు, మొబైల్ మాట్లాడుతూ వాహనాలునడిపిన వారిపై 551 కేసులు, జంపింగ్ సిగ్నల్ 34 కేసులు, వాహనాల పత్రాలు లేనివారిపై 826 కేసులు సీట్‌బెల్టు ధరించి వారిపై 107 కేసులు, అతివేగంగా వాహనాలు నడిపిన వారిపై, ఓవర్‌లోడ్ కేసులు, త్రీబుల్ రైడింగ్‌పై 1196 కేసులు, రాంగ్‌పారి ్కంగ్ వాహనాలపై 1888 కేసులు, త్రీవిలర్ వాహనాలపై 1454 కేసులు, డ్రంక్ అండ్ డ్రైవింగ్‌పై 377 కేసులునమోదు చేయడంజరిగిందన్నారు. రూ.4,62,524 ఈచలానాలు పెండింగ్‌లో కాగ 2,589 చలానాలకు గాను రూ.7,98,415లు రికవరీచేసినట్లు తెలిపారు.

## ప్రగతిపై తెదేపావి తప్పుడు ప్రచారాలు



నంద్యాల క్రైం, మే 3, ప్రభాతవార్త: గ్రామ పట్టణ వాడ వాడల్లో అభివృద్ధి జరుగుతుంటే తెదేపా నాయకులు ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్‌బాషలు పేర్కొన్నారు. బుధవారం ముల్లాన్‌పేటలోని 10 వార్డులో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన సిసిరోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయనతో పాటు ఎమ్మెల్సీ ఇసాక్‌బాష, మున్సిపల్ చైర్మన్ మాబున్నిసా, వార్డు కౌన్సిలర్ అబ్దుల్ మజీద్‌లున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి వైపు పయనిస్తున్నాయని తెలిపారు. తెదేపా నేతలకు జరుగుతున్న అభివృద్ధిపై కుళ్లు కుతంత్రాల ప్రయోగాలు చేస్తున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో-అప్షన్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ ఉమెన్స్ హాస్టల్ విభాగాలను పరిశీలన

**అకాడమిక్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.సత్య వరప్రసాద్,ఇంచార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య.....**



కర్నూలు క్రైమ్,మే,03,ప్రభాతవార్త :- కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల న్యూ వ్యాధి నిర్ధారణపరీక్షా కేంద్రం న్యూ డయాగ్నస్టిక్ బ్లాక్ మరియు పజీ ఉమెన్స హాస్టల్ భవనాలను అకాడమిక్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.సత్య వరప్రసాద్ పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాల కాన్ఫరెన్స్ హాల్లో హెచ్ఓడిఎస్ తో సమీక్ష సమావేశం నిర్వహించి పలు వైద్య అధ్యాపకులతో వైద్య కళాశాల మరియు సర్వజన వైద్యశాల పై పలు నూచనలు తెలియజేశారు.న్యూ డయగ్నస్టిక్ బ్లాక్ మరియు పీజీ ఉమెన్స్ హాస్టల్ భవనాలను పర్యవేక్షించారు.ఇంచార్జ్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ రేపు జరగబోయే కార్యక్రమానికి దయాగ్నస్టిక్ బ్లాక్ మరియు పీజీ ఉమెన్స్ హాస్టల్ పనుల గురించి తీశారు.అనంతరం ఇనాగరేషన్ మరియు రూట్ మ్యాప్ లను పరిశీలించారు.స్టేట్ క్యాన్సర్ యూనిట్ బిల్డింగ్ మరియు మాస్టర్ ప్లాన్ పనులను పరిశీలించి అనంతరం ఎంసిహెచ్ విభాగాన్ని పరిశీలించారు.అనంతరం అక్కడున్న డెలివరీ పేషెంట్ల గురించి తీశారు.ఈ కార్యక్రమంలో కర్నూలు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సాయి సుధీర్ డా.శ్రీహరి డా.వెంకట రంగా రెడ్డి మరియు ఆసుపత్రి డిప్యూటి సూపరింటెడెంట్ డా.ప్రభాకర్ రెడ్డి మొదలగు వారు తదితరులు పాల్గొన్నారు.

# మాయలూరులో ప్రశాంతంగా ముగిసిన పెద్దమ్మ జాతర

**అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఎంపీ, మాజీ మంత్రి**





ఉయ్యాలవాడ, మే3,ప్రభాతవార్త: ఉయ్యాలవాడ మండలంలోని మాయలూరి గ్రామంలో రెండురోజుల పాటు పెద్దమ్మ జాతర ఘనంగా గ్రామ పెద్దలు నిర్వహించారు. బుధవారం నాటికి జాతర పూర్తికావడంతో ప్రముఖులు స్వామివారిని దర్శించుకొని గ్రామస్థులు ఇచ్చిన విందులో పాల్గొన్నారు. నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి (నాని) ఆయన వెంట మండల వైసీపీ నాయకులు బుడ్డాచంద్రమోహన్‌రెడ్డి, పోచా వెంకటరెడ్డి, గజ్జల క్రిష్ణారెడ్డి, మండలంలోని వైసీపీ నాయకులు పాల్గొన్నారు. అలాగే మాజీ మంత్రి భూమా అఖీల ప్రియ, భార ్గవ్‌రామ్, జగత్ విఖ్యాత్‌రెడ్డి, మండల టిడిపి నాయకులు బోరెడ్డి శేఖర్‌రెడ్డి, బోరెడ్డి నర్సిరెడ్డి, మాయలూరు వెంకటనారాయణరెడ్డి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్ని అమ్మవారిని దర్శించుకోన్నారు.

## రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్లను త్వరితగతిన పూర్తి చేయండి - సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



ఆదోని రూరల్,మే 3,ప్రభాతవార్త : రీసర్వే పూర్తయిన గ్రామాల్లో హద్దురాళ్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదోని సబ్‌కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం ఎమ్మిగనూరు మండలం దేవబెట్ట గ్రామం నందు వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష రీసర్వే పూర్తయిన గ్రామంలో హద్దురాళ్ల ఏర్పాట్లను సబ్ కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని డివిజన్‌లో మొదటి ఫేస్‌లో 58గ్రామాల్లో రీసర్వే పూర్తి చేసుకుని ఇప్పటివరకు హదు రాళ్లు ఏర్పాటు 26గ్రామాల్లో పూర్తి చేశారన్నారు. మిగిలిన 32గ్రామాలు మే20లోపు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. గ్రామ/వార్డు సచివాలయాల్లో సర్వీసులు పెంచి ప్రజలకు సేవలు అందించాలని సూచించారు. అలాగే ఎమ్మిగనూరు పట్టణం నందు శిల్ప కాలనీ 27,29వ వార్డు వీవర్స్ కాలనీ,26వ వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సర్వీసెస్ తక్కువగా ఉన్నాయని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలందించాలని సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయ రికార్డులు, మూమెంట్ రిజిస్టర్, మెయింటెనెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎమ్మిగనూరులో సోగునూరు రోడ్డు డంపింగ్ యార్డు సమీపంలో ఉన్న వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకొనుటకు దరఖాస్తు చేసుకోగా క్షేత్రస్థాయిలో ఆ స్థల ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జయన్న, మున్సిపల్ కమీషనర్ గంగిరెడ్డి, మండల సర్వేయర్ అశోక్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లక్ష్మన్న తదితరులున్నారు.

## వైభవంగా పెద్దమ్మ తల్లి దేవర



మహానంది, మే 3, ప్రభాతవార్త: మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో పెద్దమ్మతల్లి వేడుకలు వైభవంగా నిర్వహించారు. బుధవారం శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి పెద్దమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామనాయకులు స్వాగతం పలికారు. దేవరకు వేలాదిగా భక్తులు గ్రామ ప్రజలు బంధుమిత్రులతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద ఎత్తున భక్తులు తరలిరావడంతో నంద్యాల-గిద్దలూరు ప్రధాన రహదారి వాహనాల రద్దీతో కిటకిటలాడింది. కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. అనంతరం అక్కడికి పోలీసులు చేరుకొని ట్రాఫిక్ నియం త్రణ నుంచి వాహనాలు పంపివేశారు. ఈకార్యక్రమంలో గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లాను పారిశ్రామికంగా అభివృద్ధి

**-166 పరిశ్రమలకు రూ.16.52 కోట్ల సబ్సిడి మంజూరు**



నంద్యాల, మే 3, ప్రభాతవార్త: జిల్లాలో ఉపాధి అవకాశాలు సృష్టించే సేవారంగ పరిశ్రమలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ పరిశ్రమ అధికారులను అదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో పరిశ్రమల కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా మేనేజర్ శ్రీనివాసయాదవ్, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్సీ, ఎస్టీ ఛాంబర్ అఫ్ కామర్స్ ఇండస్ట్రీ ప్రసిడెంట్ రాజ మహేంద్రనాధ్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ రామలింగారెడ్డి వివిధ శాఖల అధికారులుపాల్గొన్నారు. ఈసందర ్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాను పారిశ్రామికరంగా అభివృద్ధి చేయాలన్నారు. జిల్లాలో 166 సేవా రంగాల పరిశ్రమలకు రూ.16.52 కోట్లు సబ్సిడి మంజూరుచేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. బేతంచెర్ల స్లాబ్స్, ఆళ్లగడ ్గ రాతి శిల్పాలు తదితర వస్తువుల ఎగుమతుల అవకాశాలు ఎక్కువగా ఉన్న నేపద్యంలో ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను కలెక్టరు ఆమోదించారు. గ్లోబల్ ఇన్వేస్టుమెంట్‌లో భాగంగా మన జిల్లాకు జెఎస్‌డబ్ల్యు, అల్ట్రాటెక్, రాంకో, జయజో ్యతి నాలుగు సిమెంటు పరిశ్రమల కార్యచరణ ప్రణాళికపై సమీక్షించారు. వివిధ రకాలైన పేలుడు పదార్థాలకు సంబంధించిన లైసెన్స్‌లను మార్గదర్శక సుత్రాల ప్రకారం జారీచేయాలని అదేశించారు. పిఎంఈజిపిలో లబ్దిదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను రాజమహేంద్రనాద్ కలెక్టరు దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు ఐఎంఎ సత్కారం



నంద్యాల క్రైం, మే 3, ప్రభాతవార్త: నంద్యాల వైద్యకళాశాల రావడం కోసం విశేషంగా కృషిచేసిన నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అని ఐఎంఏ వైద్యులు అన్నారు. మంగళవారం రాత్రి ఐఎంఎ నాయకులు ఎమ్మెల్యేను ఆయన స్వగృహంలో ఘనంగా సత్కరించారు. ఈసందర ్భంగా ఐఎంఎ అధ్యక్షులు డా.రవికృష్ణ మాట్లాడుతూ పట్టణానికి సమీప నియోజకవర్గ ప్రజలకు అనువైన స్థలంలో ఏర్పాటుకు అనేక అవరోధాలు అధిగమించి ఈసంవత ్సరం నేషనల్ మెడికల్ కమిషన్ 150 సీట్లు కేటాయించడం కోసం ఎమ్మెల్యే పట్టుదల కృషి ప్రశంసనీయమని తెలిపారు. మెడికల్ కళాశాల ఏర్పాటుతో సూపర్ స్పెషాలిటి వైద్యసేవలు ఉన్నత ప్రమాణాలతో ప్రజలకు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నంద్యాలకు వైద్యకళాశాల కేటాయించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. వైద్యశాఖ మంత్రి విడుదల రజని సహకారంతో వైద్యకళాశాలను అనుబంధ అసుపత్రిని అధునికంగా రూపుదిద్దుతామని తెలిపారు. ఉన్నత స్థాయి వైద్యసేవలు నంద్యాల ప్రాంత ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు. ఈకార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్ష కార్యదర్శులు డా.జఫ్రుల్లా, చంద్రశేఖర్, కార్యదర్శి డా.విజయభాస్కర్‌రెడ్డి, రాష్ట్ర వర్కింగ్ కమిటి సభ్యులు అనిల్‌కుమార్, డా.వినోద్‌కుమార్, ప్రముఖ వైద్యులు డా.మధుసూదన్‌రావు, డా.రాకేష్‌రెడ్డి, డా.భార్గవర్ధన్‌రెడ్డి, డా.లక్ష్మయ్య, డా.ఉపేంద్రనాధ్, ఐఎంఎ రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి డా.వసుధ, అధ్యక్ష కార్యదర్శులు డా.నర్మదా, డా.మాధవి, కార్యదర్శి సౌజన్య, మిషన్ పింక్‌శాఖ అధ్యక్షులు డా.నాగమణి, కార్యదర్శి డా.అరుణకుమారిలు పాల్గొన్నారు.

## జగనన్న కాలనీ గృహ నిర్మాణాలు పరిశీలన



మంత్రాలయం,మే 3,ప్రభాతవార్త: నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో నూతనంగా నిర్మిస్తున్న జగనన్న కాలనీ గృహ నిర్మాణాలను ప్రత్యేకాధికారి, మార్కెటింగ్ శాఖ ఏడి నారాయణ బుధవారం పరిశీలించారు.మండలంలోని ఏఏ గ్రామాల్లో గృహ నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో గృహ నిర్మాణ శాఖ డిఈ లాల్‌కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అంతకుముందు స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం ప్రభుత్వం అమలు చేస్తున్న స్పందన,జగనన్నకు చెబుదాం, నాడు-నేడు,గృహ నిర్మాణాలు తదితర అంశాలపై సమీక్షా సమావేశం ఉంటుందని తెలిపారు.కాబట్టి ప్రతి ప్రభుత్వ అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహశిల్దార్ చంద్రశేఖర్,ఎంపిడిఓ ప్రభావతి,ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ వేదస్వరూప,ఏపిఎం జయశ్రీ,ఏపిఓ తిమ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ నుండి మహా సంప్రోక్షణ కుంభాభిషేకం



నందికొట్కూరు,మే 3,ప్రభాతవార్త: శ్రీశోభకృత నామ సంవత్సరం వైశాఖ మాసం నందు ఈ నెల 7వ తేదీ నుండి 11వ తేదీ వరకు శ్రీవాసవి కన్యక పరమేశ్వరి ఆలయ ప్రాంగణం నందు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర ంలో మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లుగా కమిటీ నిర్వాహాకులు తెలిపారు. సిద్ధాంతుల సూచనల మేరకు నగరేశ్వరస్వామి ధ్వజ ప్రతిష్ట, శ్రీచక్ర మహ మేరు చర యంత్ర ప్రతిష్ట, నాగమయ్యల ప్రతిష్ట, బచ్చాల ఎల్లమ్మ వారి ప్రతిష్ట, సంప్రోక్షణ, మహాకుంభాభిషేకం, శత చండీహోమం, నగరేశ్వరస్వామి వారి ఉత్సవ విగ్రహాల ఆవిష్కరణ, పూజా కళ్యాణం, నూతన నిర్మాణానికి భూమి పూజ, లక్ష్మీదేవిఅశ్వస్తనారాయణ(రాగిచెట్టు మరియు వేప చెట్టుల) కళ్యాణం మహోత్సవం, 11వ తేదీన మహాపూర్ణాహుతి, జీవన్యాసం, మహాకుంభాభిషేకం, మహానైవేద్యం, శాంతి కళ్యాణం, దేవాలయ స్థాపన 1981 నుండి నేటి వరకు జరగని కొన్ని కార్యక్రమాలను సిద్ధాంతులు చంద్రమౌళీ భాస్కర స్వామీజి, మాగాపు వీరభద్ర శివాచార్య, ఎన్.సాయిదీక్షితులు పర్యవేక్షణలో జరుగుతాయని ఆర్యవైశ్య సంఘం కమిటి నిర్వాహాకులు తెలిపారు.

## నాగలూటిలో బైరెడ్డి సిద్ధార్థరెడ్డి



మిడుతూరు, మే03, ప్రభాతవార్త ; మండలంలోని నాగలూటి గ్రామంలో సింగిల్‌విండో చైర్మన్ తమిదల నాగతులసిరెడ్డి గృహాన్ని ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో పురాతన ఆంజనేయస్వామి దేవాలయం పునరుద్ధరణకు సంబంధించి నిధుల మంజూరుకై సిద్ధార్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఈఓ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో శ్రీవాణి ట్రస్ట్‌కు సంబంధించిన అధికారులు దేవాలయ నిర్మాణ ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ విషయం సింగిల్‌విండో చైర్మన్ సిద్ధార్థతో చర్చించారు. వెంటనే నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తానని వారికి సిద్ధార్థ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు తుపాకుల నభీరసూల్, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ దువ్వా చిన్నమల్లారెడ్డి, వైకాపా నాయకులు చిన్నపులాలప్రెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎల్లారెడ్డి, కరీం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన మాజీ ఎమ్మెల్యే బీసీ**



బనగానపల్లెరూరల్,మే3,ప్రభాతవార్త: బనగానపల్లె మండలంలోని పెద్దరాజు పాలెం గ్రామంలో బుధవారం శ్రీ పెద్దమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు.ఈ జాతర మహోత్సవానికి స్థానిక టీడీపీ నాయకుల ఆహ్వానం మేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శ్రీ పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామ టీడీపీ నాయకులు ఆయనకు పూలవర్షంతో,పూలమాలలతో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో గ్రామ దేవత అయిన శ్రీ పెద్దమ్మ తల్లికి జాతర నిర్వహించడం వల్ల ఆ గ్రామంలో రైతులు,ప్రజలు సుఖసంతోషాలతో ఉంటారని అదే విధంగా పాడిపంటలు బాగా పండి రైతులు సుభిక్షంగా ఉంటారని ఆయన పేర్కొన్నారు.అదే విధంగా శ్రీ పెద్దమ్మ తల్లి ఆశీస్సులు గ్రామ ప్రజల పై అదే విధంగా నియోజకవర్గ ప్రజల పై ఉండాలని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డి వ్యక్తిగత కార్యదర్శి మురళీమోహన్‌రెడ్డి, నంద్యాల పార్లమెంట్ తెలుగుయువత కార్యదర్శి ఎర్రబోలు పవన్‌కుమార్‌రెడ్డి, రాజు, గ్రామ టీడీపీ నాయకులు,మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్ 2023లో 99.56 శాతంతో కర్నూలుకు చెందిన ఆకాష్



కర్నూలు విద్య, మే 3, ప్రభాతవార్త: కర్నూలులోని ఆకాష్ బైజూస్ విద్యార్థి శివ కుమార్ గులపాల ఇటీవల జరిగిన జాయింట్ ఎంట్రెన్స్ ఎగ్జామినేషన్ (జెఈఈ)2023 మెయిన్‌లో 99.56 శాతం సాదించి తల్లిదండ్రులతో పాటుగా ఇనిస్టిటూ ్యట్‌కు గర్వకారణంగా నిలిచారు. అత్యంత కఠినమైన పరీక్షగా భావిస్తోన్న ఐఐటి జెఈఈలోవిజయం సాధించేందుకు శివకుమార్ ఆకాష్ బైజూస్ ఇనిస్టిట్యూట్‌లో చేరాడు. కాన్సెప్ట్‌లను అర్థం చేసుకోవడంలో తాము పడిన కష్టం, లెర్నింగ్ షెడ్యూల్స్‌కు కట్టుబడి ఉండటమే మంచి శాతం సాధించి ఎలైట్ జాబితాలో చోటు సంపాదించుకోవడానికి కారణం అన్నారు. శివకుమార్ గులపాలను అభినందించిన ఆకాష్ బైజూస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అభిషెక్ మహేశ్వరీ మాట్లాడుతూ అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యారు ్ధలను అభినందిస్తున్నానన్నారు. పర్సంటైట్ టాపర్‌గా వీరు సాధించిన విజయం వారు పడిన కష్టం, అంకితభావం, అతని తల్లిదండ్రులు అందించిన మద్దతు గురించి ఎంతో వెల్లడిస్తుందన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలను వారు సాధించాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

## వైసీపీ పాలన అంతమయ్యే రోజులు దగ్గరలో ఉన్నాయి

**-టిడిపి రాష్ట్ర మైనార్టీసెల్ అధ్యక్షులు**



నంద్యాల విద్య, మే 3, ప్రభాతవార్త: గత నాలుగు సంవత ్సరాల కాలంలో వైసీపీ ప్రభుత్వంపై ప్రజలు విసిగి వేసారి పోయారని రాబోయే ఎన్నికల్లో టిడిపి పార్టీ అధికారంలోకి రావడం, ముఖ్యమంత్రిగా నారాచంద్రబాబు నాయుడు ఎన్నిక కావడం తధ్యమని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలాన ముస్తాక్ అహమ్మద్ తెలిపారు. యువగళం పాదయాత్రలో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న కాలినడకలో 88వ రోజు ముస్తాక్ అహమ్మద్ అడుగులో అడుగేసి నడిచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని నిరుద్యోగులకు కుచ్చటోపీ పెట్టారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిసు ్తన్న విద్యార్థి, యువత ప్రజా వ్యతిరేక విధానాల మీద అందరు పోరాటం చేయాలని ఆయన సూచించారు. నేనున్నాను, నేను విన్నాను అని పాదయాత్రలో భాగంగా అనేక వాగ్దానాలు చేసి ముఖ్యమంత్రి అయిన తరువాత సమస్యలు గాలికి వదిలేశారని తెలిపారు. సిపిఎస్ రద్దు అన్నారు వదిలేశారు. ఉద్యోగులకు, పెన్షనర్లకు సకాలంలో జీతాలు ఇచ్చే పరిస్థితి కూడ లేదని వాపోయారు. యువగళం పాదయాత్రకు వస్తున్న జనాలను చూసి వైసీపీ పార్టీలో వణుకుపుట్టిందని పేర్కొన్నారు.సమావేశంలో టిడిపి కార్యకర్తలు అధిక తదితరులు పాల్గొన్నారు.